www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 31 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 24,శుక్రవారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 31 | Rangareddy | Editor : Yela Purushotham | 24,Friday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## సిపిఐ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎ.ఐ.టి.యు.సి141 వ మేడేకి పిలుపు



మొయినాబాద్, ఏప్రిల్ 23 (నగర నిజం):గురువారం మొయినాబాద్ మండలంలో. చికాగో కార్మికులే అమరవీరుల స్ఫూర్తితో వ్యతిరేక లేబర్ కో డాల్లా రద్దుకే తిరుగుబాటు ప్రకటిద్దాం ప్రపంచ కార్మికులారా ఏకంకండి మే డే వర్ధిల్లాలి.మొయినాబాద్ మండలంలో సిపిఐ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎ.ఐ.టి.యు.సి141 వ మేడే పిలుపు. ఈరోజు మొయినాబాద్ మండలంలో. ఈరోజు ముఖ్య అతిథులు సిపిఐ చేవెళ్ల ఇన్చార్జి కే రామస్వామి మాట్లాడడం జరిగిందిసిపిఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రంగారెడ్డి జిల్లా వడ్ల మంజుల జర్నల్ ఖాన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ 1895 లో ఫ్యాన్స్ లో ప్రారంభం అయ్యింది 190 5లో ఫ్రాన్స్ లో ప్రారంభమయ్యింది 195 లో ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ ఏర్పడింది అమెరికన్ హపు లేబర్గా కార్మిక సంఘాలుగా ఏకమయ్యాయి 1945 లో ప్రారంభమైంది అయినా వరల్డ్ ఫెడరేషన్ యూనియన్ ఏర్పడింది1949 లో మెటల్ వర్క్ అంతర్జాతీయ కార్మిక సంఘం ఏర్పడింది ఐఎల్ఓ 1950 లో ఏర్పడింది అమెరికాలోని చికాగో నగరం నడిబొడ్డులో గల హే మార్కెట్లో లో 18 86 మే 1 మే కార్మిక హార్వెస్టర్ అనే సంస్థ లో సమ్మె జరుగుతుంది సమ్మెను ఇచ్చినం చేయటానికి మే 3 వ తేదీనాడు వేరే కార్మికులతో పనిచేయటానికి ప్రయత్నించింది అందుకు నిరసనగా మే 3 వా తేదీన మే కార్మిక్ ఆర్ వెస్టర్ కంపెనీ కార్మికుల సభను నిర్వహిస్తుండగా యజమాన్యం రౌడీలతో సభ పై దాడి చేయించి ఘర్షణ జరుపుతుండగా పోలీసులు రంగంలోకి దించి కాల్పులు జరిపించింది డిమాండ్లు 13 డిమాండ్ నిర్వహించాలి

## యశోద హాస్పిటల్‌లో గొంతు క్యాన్సర్‌కు రేడియేషన్ థెరపీతో అరుదైన చికిత్స



ఖమ్మం:(నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 23,ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఖమ్మం ప్రాంతం చెందిన 86 సంవత్సరాల వృద్ధురాలు శ్వాస తీసుకోవడంతో ఇబ్బంది పడుతూ గొంతు నొప్పితో బాధపడుతూ హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించంగా అక్కడ వైద్య బృందం యం ఆర్ ఎల్ ఐ ఎన్ ఏ సి రేడియేషన్ థెరపీలో సరికొత్తదైన పరికరం తో అరుదైన శాస్త్ర చికిత్స అందించామని తెలిపారు . ఆమె గొంతులో ఒక పెద్ద కణితి శ్వాస మార్గానికి అడ్డుగా ఉన్నట్లు గుర్తించారు . ఆమెకు అత్యవసరంగా ట్రాకియోస్టమీ ( శ్వాసనాళికను తెరవడం) చేశారు . తదుపరి పరీక్షలలో హైపోఫారింజియల్ క్యాన్సర్ స్వరపేటికకు (లారింక్స్) వ్యాపించి , అడ్డంకిని కలిగిస్తున్నట్లు తేలింది . అంతటి వృద్ధాప్యం మరియు బలహీనమైన ఆరోగ్య పరిస్థితిలో , ఉపశమన చికిత్స మాత్రమే చేయగలమని , నయం చేయడం కష్టమని భావించారు . సాధారణ పద్ధతిలో చికిత్స చేయడం సవాలుతో కూడుకున్నది . మొదట ఆమెను ఐసియులో స్థిరీకరించి , క్యాన్సర్ను నిర్ధారించడానికి పి ఈ టి సి టి స్కాన్ మరియు బయాప్సీతో నెమ్మదిగా పరీక్షించారు . ఆమె వయస్సు మరియు ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని , రేడియేషన్ థెరపీ ఒక్కటే మార్గం కావడంతో తరువాత దాని కొంచెం సైడ్ కి తరలించారు . ఆమెకు కొద్ది రోజుల్లోనే హైపోఫ్రాక్షనేటెడ్ రేడియోథెరపీతో చికిత్స అందించారు . ఆమె క్రమంగా తీవ్ర అనారోగ్యం నుండి కోలుకుని మళ్లీ నడవడం ప్రారంభించారు . చికిత్స పూర్తయిన 3 నెలల తర్వాత చేసిన ఫాల్ అప్లో ఆమె క్యాన్సర్ నుండి పూర్తిగా విముక్తి పొందారని అన్నారు . మెదడు కణితులు , ప్రోస్టేట్ , ఊపిరితిత్తులు , కాలేయం క్యాన్సర్ల వంటి వాటికి 5 రోజుల్లో క్యాన్సర్ చికిత్స . ఆసుపత్రి సందర్శనలను తగ్గించడం మరియు రోగి ఒత్తిడిని తగ్గించడం . దుష్ప్రభావాలు లేవు అన్ని వయసుల వారికి సురక్షితం , 90 ఏళ్ల వయస్సు గల రోగులకు కూడా సురక్షితంగా చికిత్స చేయవచ్చు . ఎం ఆర్ ఎల్ ఐ ఎన్ ఏ సి తో ప్రపంచ క్యాన్సర్ సంరక్షణలో భారతదేశం ఒక పెద్ద ముందడుగు వేసింది . ఈ సాంకేతికత కచ్చితత్వం మరియు భద్రతను మెరుగుపరచడమే కాకుండా , ఒకప్పుడు నయం చేయడం అసాధ్యం అని భావించిన క్యాన్సర్లకు చికిత్స చేయడం ద్వారా రోగులకు ఆశను కూడా ఇస్తుంది," అని డాక్టర్ ప్రదీప్ కరుమంచి అన్నారు . భారతదేశంలో ఎం ఆర్ ఎల్ ఐ ఎన్ ఎ సి ల కు మార్గదర్శకులుగా నిలవడం ఆంకాలజీలో ఒక గొప్ప ముందడుగును సూచిస్తుంది . ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత్ ఇలాపురం , ఎం ఆర్. శ్రీధర్ రావు , బాల కృష్ణ , నాగార్జున పాల్గొన్నారు .

## ఎర్త్ వీక్ సందర్భంగా కేజీఆర్సీఈటీలో భారత్ సస్టైనబిలిటీ మిషన్ 2026





మొయినాబాద్, ఏప్రిల్ 23 (నగర నిజం): ఎర్త్ వీక్ సందర్భంగా కేజీఆర్సీఈటీ లో భారత్ సస్టైనబిలిటీ మిషన్ 2026 నిర్వహణ కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (సి.ఐ.ఎస్.టి), రీసెర్చ్ హైట్స్ మరియు పర్యావరణ పరిరక్షణ శిక్షణ మరియు పరిశోధనా సంస్థ సంస్థలతో కలిసి, ఎర్త్ వీక్ సందర్భంగా "భారత్ సస్టైనబిలిటీ మిషన్ 2026" ను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ అవగాహన పెంపొందించడం, స్థిరమైన జీవన విధానాలను ప్రోత్సహించడం, మరియు వాతావరణ మార్పు సమస్యలపై విద్యార్థులు మరియు సమాజం చురుకుగా పాల్గొనేలా చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎర్త్ వీక్ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి, ఇవి పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించడమే కాకుండా సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తాయి. ఈ కార్యక్రమాలలో ప్లాస్టిక్ సేకరణ డ్రైవ్, క్లైమేట్ యాక్షన్ పై అవగాహన కార్యక్రమం, సస్టైనబుల్ లైఫ్‌స్టైల్ చాలెంజ్ డే, గ్రీన్ క్యాంపస్ ఆడిట్ డ్రైవ్, మరియు వేస్ట్ టు వెల్త్ మినీ హ్యాకథాన్ వంటి కార్యక్రమాలు ఉన్నాయి. ఈ కార్యక్రమాలను సి.ఐ.ఎస్.టి హెడ్ డా. పి. సమ్యుక్త ప్రారంభించగా, టీమ్ సి.ఐ.ఎస్.టి సభ్యులు అయిన అసోసియేట్ హెడ్ శ్రీ బి. లింగం, అలాగే అధ్యాపకులు డా. శేషప్ప, జి. రవి కుమార్, ఎం. లక్ష్మణ్, మోహన్, సచిన్, ప్రీతి, నిహారిక మరియు ప్రణయ్ అమలు చేస్తున్నారు. అలాగే, ఇ.డబ్ల్యూ.బి స్టూడెంట్ చాప్టర్ కూడా ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటోంది. అన్ని విద్యార్థులు ఈ కార్యక్రమాలలో పాల్గొని, ఇవి తమ విద్యతో సమానంగా ముఖ్యమైనవని అవగాహన పొందుతున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా పర్యావరణ బాధ్యతను పెంపొందించడం మరియు స్థిరమైన భవిష్యత్తు కోసం సమిష్టిగా పనిచేయాలనే స్ఫూర్తిని కలిగించడం ప్రధాన లక్ష్యం. విద్యార్థులు, అధ్యాపకులు మరియు సమాజ సభ్యులు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు.

# నగరనిజం

# జిల్లా అనుబంధం

## యువతకు ప్రేరణగా రొల్లిష్టా స్టోర్ ప్రారంభం





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 (నగర నిజం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో యువత స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందించే మరో అడుగు పడింది. హైదర్‌నగర్ డివిజన్‌లోని అడ్డగుట్ట, చిట్టి నగర్‌లో నూతనంగా స్థాపించబడిన "రొల్లిష్టా స్టోర్"ను ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ఘనంగా ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. స్థానిక ప్రజలు, యువత, వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్టోర్‌ను ఆధునిక సౌకర్యాలతో, వినూత్న ఆలోచనలతో రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రాంతీయ అవసరాలను దృష్టిలో ఉంచుకొని వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ స్టార్టప్‌ను ప్రారంభించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, యువత స్వశక్తితో ఎదగడానికి స్టార్టప్‌లు ఒక మంచి వేదికగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు తల్లిదండ్రుల మద్దతు కూడా యువత విజయానికి కీలకమని ఆయన అన్నారు. స్వయం ఉపాధి ద్వారా యువత ఆర్థికంగా బలపడటమే కాకుండా ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించగలరని ఆయన సూచించారు.స్టోర్ వ్యవస్థాపకులు కె. భరత్ కుమార్, సమీర్‌లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. తక్కువ వనరులతో ప్రారంభించి, పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగుతున్న యువతకు ఇది మంచి ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ స్టార్టప్ మరింత విస్తరించి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం సభ్యులు పితాని శ్రీనివాస్, దంపనబోయిన శ్రీనివాస్, కుడుపూడి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. వారు స్టోర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజలు కూడా కొత్తగా ప్రారంభమైన ఈ స్టోర్ ప్రాంతానికి ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.మొత్తానికి, అడ్డగుట్టలో ప్రారంభమైన ఈ "రొల్లిష్టా స్టోర్" యువత ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలుస్తూ, స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా కీలక పాత్ర పోషించనుంది.

## ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి

### సమ్మెకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు



మేడ్చల్, ఏప్రిల్ 23 (నగరం నిజం)మేడ్చల్ ప్రాంతంలో ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ సమ్మె కారణంగా సాధారణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చే బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు కార్మికుల రెగ్యులరైజేషన్, ప్రభుత్వంలో విలీనం, రిటైర్మెంట్ అనంతరం పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అకిటి నవీన్ రెడ్డి, నాగరాజు, ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విజయ గణపతి ఆలయంలో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



కుత్బుల్లాపూర్ (నగర నిజం ప్రతినిధి):కుత్బుల్లాపూర్ న్యూ వివేకానంద నగర్‌లోని శ్రీ విజయ గణపతి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు జాలిగం రాకేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై గణపతి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.జాలిగం రాకేష్ మాట్లాడుతూ, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు ప్రజలకు ఆధ్యాత్మిక శాంతిని కలిగిస్తాయని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, ఆలయ ట్రస్ట్ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే ఆలయ అభివృద్ధి కోసం స్వామివారికి విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ఆలయ ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.చివరగా, శ్రీ విజయ గణపతి స్వామివారి కృపతో సమస్త ప్రజలకు శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.

# 10 లక్షలు చోరీ చేసిన నిందితుడు కటకటాల్లోకి

## నగదు తీసుకెళుతున్న రైతులు నిత్యం అప్రమత్తంగా ఉండాలి

### కందుకూరు సిఐ హెచ్ వెంకటేశ్వర్లు






మహేశ్వరం ఎప్రిల్ 23, (నగరనిజం) :అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కందుకూరు సిఐ హెచ్ వెంకటేశ్వర్లు సూచించారు. ఈనెల 16వ తేదీన జరిగిన దొంగతనం కేసులో పోలీసులు కీలక నిందితుడిని పట్టుకున్నారు. కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నోజిగూడ గ్రామానికి చెందిన ఢిల్లీ నారాయణ కందుకూరు స్టేట్ బ్యాంక్‌లో నుంచి రూ.10 లక్షల రూపాయలు నగదు తీసుకొని ఇంటికి వెళ్తుండగా, గుర్తు తెలియని వ్యక్తులు అతని వద్ద ఉన్న నగదును దోచుకుని పరారయ్యారు.ఈ ఘటనపై బాధితుడు ఫిర్యాదు చేయడంతో కందుకూరు సీఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటన స్థల పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించిన పోలీసులు, నలుగురు వ్యక్తులు రెండు వాహనాలపై ఈ దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు.గురువారం నిందితుల్లో ఒకడైన మేకల నానిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతని వద్ద నుంచి రూ.8 లక్షల రూపాయల నగదు, ఒక సెల్‌ఫోన్, ఒక పల్సర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. మిగతా నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్యాంకుల నుంచి పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్తున్న ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మల్లాపూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు










మల్లాపూర్ ఏప్రిల్ 23 (నగర నిజం) జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలము కొత్తదామరాజు పల్లి గ్రామంలో గురువారం 16 ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఇల్లు లేని పేద వాళ్లకు , అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని అన్నారు. కొత్త దామరాజు పల్లి సర్పంచ్ లింబాద్రి ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి , వారి కుమారుని పెళ్లి ఆహ్వాన పత్రికను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోటగిరి ఆనంద్ గౌడ్ మరిపెల్లి మల్లయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తూప్రాన్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల చివరి రోజు పిటిఎం సమావేశం

### విద్యార్థులకు బహుమతుల ప్రదానం






మెదక్ బ్యూరో :నగర నిజం: తూప్రాన్, ఏప్రిల్ 23: పాఠశాల చివరి రోజు సందర్భంగా తూప్రాన్ ఎం.పి.పి.ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన పేరెంట్–టీచర్ మీటింగ్ సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రుల అభిప్రాయాలను స్వీకరించి, ప్రతి తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి, రెండో, మూడో బహుమతులను ఎంఈఓ డాక్టర్ పార్వతి సత్యనారాయణ చేతుల మీదుగా ప్రదానం చేశారు. అలాగే విద్యార్థుల ప్రగతి పత్రాలను కూడా అందజేశారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల క్రమశిక్షణ, ప్రధానోపాధ్యాయుల పనితీరును ప్రశంసించారు. లక్ష్మణ్ గారు బాధ్యతలు స్వీకరించిన తర్వాత పాఠశాలలో అన్ని వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం విద్యార్థుల ఇళ్లకు వెళ్లి చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించడం, టీవీ, మొబైల్ వినియోగం తగ్గించాలని సూచించడం ద్వారా విద్యార్థుల్లో మంచి మార్పు తీసుకువచ్చారని కొనియాడారు.ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ మాట్లాడుతూ, పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేట్ పాఠశాలలకు సమానంగా విద్యను అందిస్తున్నామని చెప్పారు. క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం, ఏఐ విద్య, పరిశుభ్రమైన వసతులు, ఆటలు, నృత్యం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.ఎంఈఓ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ, జిల్లాలోనే అత్యధిక విద్యార్థులు గల ప్రాథమిక పాఠశాలగా తూప్రాన్ ఎం.పి.పి.ఎస్ నిలుస్తోందన్నారు. ఉపాధ్యాయులు ఆంగ్లంలో సులభంగా బోధిస్తూ, క్రమం తప్పకుండా విద్యార్థుల హాజరు పెంచుతున్నారని ప్రశంసించారు. ఐదవ తరగతి విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలకే వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన రమ్య, మీనాక్షి, అఖిల్, నిఖిల్, కృతిక, పవిత్ర, సాయి, హర్షవర్ధన్‌లకు బహుమతులు ప్రదానం చేశారు. హరితహారం కమిటీకి చెందిన 10 మంది విద్యార్థులను కూడా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, దుర్గా, శ్రీవాణి, వనిత, రజిత, తిరుమల, అరుణ, నరేష్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే తల్లిదండ్రులు శ్రీనివాస్, సురేష్, లక్ష్మి, సునీత, భవాని, మాధురి, మమత, నర్సింలు, పద్మ తదితరులు హాజరయ్యారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలే లక్ష్యం

### తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి.





మెదక్ బ్యూరో : నగర నిజం:: 23 ఏప్రిల్ 2026రైతులకు నమ్మకమైన, అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. గురువారం మెదక్ జిల్లా ఐడీఓసీ సమావేశ మందిరంలో విత్తన డీలర్లు, సహకార సంఘాల ప్రతినిధులు, ఎఫ్‌పీఓలు , ఏఆర్ఎస్‌కే కేంద్రాల ప్రతినిధులతో నిర్వహించిన విస్తృత స్థాయి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ నేరుగా రైతులతో అనుసంధానమై, వారి ద్వారానే విత్తన ఉత్పత్తి చేపడుతుందని చైర్మన్ తెలిపారు. సేకరించిన విత్తనాలను కఠినమైన ప్రమాణ పరీక్షల అనంతరం ధృవీకరించి మాత్రమే రైతులకు అందజేస్తున్నామని అన్నారు. దీనివల్ల రైతులకు నాణ్యతపై పూర్తి భరోసా ఉంటుందని వివరించారు.వానకాలం సీజన్‌కు విత్తనాలు సిద్ధంప్రస్తుత వానకాలం (ఖరీఫ్) సీజన్‌కు సంబంధించి జిల్లాలో విత్తనాల కొరత లేదని ఆయన స్పష్టం చేశారు.సన్న రకాలు: బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638.దొడ్డు రకాలు: కెఎన్ఎం 118, ఎమ్‌టియు 1010.పై రకాల విత్తనాలు నిల్వలో సమృద్ధిగా ఉన్నాయని, ప్రభుత్వం సూచించిన రకాలను మాత్రమే డీలర్లు విక్రయించాలని ఆదేశించారు. పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము విత్తనాలను కూడా సకాలంలో రైతులకు అందజేస్తామని పేర్కొన్నారు.సహకార సంఘాల పాత్రపై సూచనలుసహకార సంఘాలు, ఏఆర్ఎస్‌కే కేంద్రాలు కేవలం రాయితీ ఉన్న పచ్చిరొట్ట విత్తనాలపైనే కాకుండా, ఇతర పంటల విత్తనాలను కూడా రైతులకు అందించడంలో చొరవ చూపాలని కోరారు. లైసెన్స్ కలిగిన ప్రతి విత్తన డీలర్ విత్తనాభివృద్ధి సంస్థ ఉత్పత్తులను తప్పనిసరిగా విక్రయించాలని సూచించారు.మెదక్ జిల్లా సాగు అంచనాలుమెదక్ జిల్లాలో ఈ సీజన్‌లో సుమారు 3.20 లక్షల ఎకరాల్లో వరి సాగు అవుతుందని అంచనా వేస్తున్నామని, అందుకు 82 వేల క్వింటాళ్ల విత్తనం అవసరమని తెలిపారు. ఇందులో కనీసం 40 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం ద్వారా సరఫరా చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే నూతన విత్తన చట్టం ద్వారా రైతుల హక్కులతో పాటు, డీలర్ల ప్రయోజనాలను కూడా ప్రభుత్వం కాపాడుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విత్తనాలను రైతులు కొనుగోలు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని విత్తన సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారుఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి నిత్యానంద్ , జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పి ప్రభాకర్ రెడ్డి ఏడీఏలు, ఎంఏఓలు, జిల్లా సహకార అధికారి (ఇజూ), విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు, విత్తన డీలర్లు మరియు ఎఫ్‌పీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 2019 బ్యాచ్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ కు మెదక్. డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ జో.జి ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం.

**అటవీ శాఖలో అలుపెరగని ఆణిముత్యం క్రమశిక్షణ గల పనితీరుకు నిదర్శనం. డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ( ఇజఖీ) జో.జి**

**కలెక్టర్ జిల్లా అధికారులు , అటవీ శాఖ సిబ్బంది శుభాకాంక్షలు వెల్లువ**

**మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రశంస.**



మెదక్ బ్యూరో: నగర నిజం 23 ఏప్రిల్2026మెదక్ జిల్లాలో డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పనిచేస్తున్న జోజి
2019 బ్యాచ్కు చెందిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ కు ఎంపిక కాబడిన సందర్భంలో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , జోజి అటవీ శాఖలో అలుపెరగని ఆణిముత్యంగా పనిచేస్తూ జిల్లాలో అటవీ శాఖను క్రమశిక్షణగా నడిపిస్తూ ఉత్తమ పనితీరు కనబరుస్తూ ప్రశంసలు అనుకుంటున్నారని కొనియాడారు. 2019 బ్యాచ్ కుచెందిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ కు ఎంపిక కావడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంలో డిఎఫ్ఓ జోజి మాట్లాడుతూ ఉద్యోగ విధి నిర్వహణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో1993లో ఎఫ్ఆర్ఓ గా జాయిన్ అయి 2008 సంవత్సరంలో అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (ూజఖీ) గా పదోన్నతి పొంది తదుపరి 2017 సంవత్సరంలో డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ గా పదోన్నతి పొంది నాగర్ కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్నట్టు వివరించారు. అటవీ శాఖలో అంచలంచెలుగా ఉన్నత పదవులు అధిరోహిస్తూ 2019 బ్యాచ్ కుచెందిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ కు ఎంపికైన సందర్భంలో ఉన్నతాధికారులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి



రాయికల్ ఏప్రిల్ 23 (నగర నిజం) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో నేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాయికల్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక విద్య పూర్తి చేసిన విద్యార్థులను తప్పనిసరిగా బాలికల ఉన్నత పాఠశాల రాయికల్ లో చేర్పించాలని ఉపాధ్యాయులను కోరడమైనది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుండి అల్పాహారం మరియు పాలను కూడా అందించనున్నట్లు తెలిపారు . ప్రభుత్వ పాఠశాలలు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్ గౌడ్, అలిరాజా,నాగరాజు, పద్మజ వనిత తిరుమల ప్రాథమిక పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ నర్సయ్య,ఉపాధ్యాయులు లక్కడి రాజారెడ్డి, వేల్పుల గంగరాజం,మండలోజు రవీందర్,పుర్రె శ్రీనివాస్, మచ్చ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 4వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తాను

### బిజెపి4వ వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,23,(నగర నిజం): మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడం కోసం కృషి చేస్తానని ఈరోజు ప్రజ్ఞాపూర్ లోని బిజెపి కార్యాలయంలో 4వ వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ మనము ఎన్నికల సందర్భంగా ఇంటింటికి తిరిగినప్పుడు వార్డు ప్రజలు అనేక రకాల సమస్యలు విన్నవించారని సమస్యలను రిజిస్టర్ లో రికార్డు చేసుకుని దశలవారీగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. 4వ వార్డులో ఏమైనా సమస్యలు ఉంటే స్వయంగా నాదృష్టికి తీసుకురావాలని అంతేకాకుండా ప్రజ్ఞాపూర్ లోని బిజెపి కార్యాలయంలో ఒక రికార్డు పుస్తకం పెట్టాము అందులో రాసివెళితే సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం చేస్తానని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ బీజేపీ నాయకులు మాజీ కౌన్సిలర్ రొట్టెల రామ్ దాసు , శ్రీరామ్ కృష్ణ , సల్ల శ్రీనివాస్ , కదుల్ల ఎల్లేశం , ఎల్ల మధు , తలారి రాజు , మంగళపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మెపై ముఖ్యమంత్రి స్పందించాలి

### గజ్వేల్ సిపిఐ పార్టీ నాయకులు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,23,(నగర నిజం): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో ముందు నిర్వహించిన ఆర్టీసీ కార్మిక సమ్మె రెండో రోజు సందర్భంగా గజ్వేల్ సిపిఐ పార్టీ నాయకులు సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని సమ్మెపై మేనిఫెస్టో పెట్టిన విధంగా ఆర్టీసీని ప్రభుత్వం లో విలీనం చేయాలి ఉద్యోగ భద్రత కల్పించాలి సమ్మెలో నుంచి కార్మికులను చర్చలకు పిలవాలి ఆర్టీసీ కార్మికులతోని పెట్టుకున్న ఏ ఏ ప్రభుత్వమనుగడ కొనసాగించలేదు కాబట్టి తెలంగాణ పోరాటంలో ఆర్టీసీ కీలక పాత్ర పోషించింది కాబట్టి ఆర్టీసీవారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశంగ గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జ్ శివలింగ కృష్ణ, పార్టీ నాయకులు ఆర్టీసీ కార్మికులు జేఏసీ నాయకులు తదితరులు ఉన్నారు.

# వనపర్తి లోని శ్రీ భగీరథ మహర్షి ఘనంగా జయంతి వేడుకలు

**నివాళులర్పించిన పార్లమెంటు సభ్యులు మల్లు రవి**
**ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి**
**జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**
**జిల్లా సాగర సంఘం అధ్యక్షులు మోడల తిరుపతయ్య సాగర్**



వనపర్తి జిల్లా : నగర నిజం ఏప్రిల్ 32 గురువారం నాడు శ్రీ భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని స్థానిక భగీరథ చౌరస్తాలో ఏర్పాటుచేసిన వేడుకలకు నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ఆయనతోపాటు స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా సగర సంఘం అధ్యక్షుడు మోడల తిరుపతయ్య సాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐ డి ఓ సి ఆవరణలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భగీరథ మహర్షి జయంతి వేడుకలకు సైతం హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన మహనీయుడు శ్రీ భగీరథ మహర్షి అని కొనియాడారు. ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధిస్తే.. వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియాడుతారని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భగీరథ మహర్షి మహాజ్ఞాని అని, పరోపకారానికి, దీక్షకు, సహనానికి ప్రతిరూపమని ఎంత కష్టాన్నైనా లెక్కచేయకుండా అనుకున్నది సాధించే వారని అన్నారు. భగీరథ జయంతి సందర్భంగా సగరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడు మోడల తిరుపతయ్య సాగర్ మాట్లాడుతూ కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన మహనీయుడు శ్రీ భగీరథ మహర్షి అని కొనియాడారు. వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియాడుతారని తెలిపారు. కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రుడు సాగర్, జిల్లా కోశాధికారి గుంటి సత్యం సాగర్, మురళి సాగర్ 19వ వార్డ్ కౌన్సిలర్, పల్లె సత్యనారాయణ సాగర్, పెద్ద నాగులు సగర, విష్ణు సాగర్, ఆర్కే రవి సాగర్, ప్రజా సంఘాల నాయకులు, సగర సంఘం నాయకులు, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాలనీలో నీటి సమస్యపై బీఆర్ఎస్ చొరవ

### రెండు రోజుల్లో బోర్లు మరమ్మతు చేస్తామని చంద్రశేఖర్ రెడ్డి హామీ



ఎల్బీనగర్, ఏప్రిల్ 23 (నగర నిజం): చైతన్యపురి డివిజన్ పరిధిలోని మున్సిపల్ కాలనీలో రెండు బోర్లు పనిచేయకపోవడంతో నెలకొన్న నీటి సమస్యపై బీఆర్ఎస్ నాయకులు స్పందించారు. కాలనీ అధ్యక్షుడు శ్రీహరి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, సీనియర్ నాయకుడు పురుషోత్తం ఈ సమస్యను స్థానిక బీఆర్ఎస్ యువ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డికి వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన కాలనీలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. బోర్ల పనితీరును పరిశీలించిన అనంతరం, రెండు రోజుల్లోనే మరమ్మతులు చేపట్టి కాలనీవాసులకు నీటి ఇబ్బంది లేకుండా చూస్తామని చంద్రశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ నాయకులు మాట్లాడుతూ, గతంలో ఒక కాంగ్రెస్ నాయకులు వచ్చినప్పటికీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని, ఫోన్ కాల్స్‌కు కూడా స్పందించలేదని ఆరోపించారు. సమస్య పరిష్కారం కోసం చంద్రశేఖర్ రెడ్డిని ఆశ్రయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానిక నాయకులు జలంధర్, పులి కిరణ్, నరేష్, చింటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ప్రతి గ్రామానికి పూర్తిస్థాయిలో అభివృద్ధికి కృషి చేయాలని**
**అన్ని శాఖల అధికారులు అభివృద్ధి దిశగా పనిచేయాలనీ**
**వనపర్తి లోని దిశ సమావేశంలో మాట్లాడుతున్న**
**పార్లమెంట్ సభ్యులు మల్లు రవి**
**మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ**
**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**
**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**






వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 23 జిల్లా కలెక్టరేట్లోని గురువారం నాడు సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి మరియు సమన్వయ పర్యవేక్షణ కమిటీ దిశా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దిశా కమిటీ చైర్మన్, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, కో చైర్మన్ మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ హాజరయ్యారు. వీరితోపాటు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఉన్నారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని శాఖల వారీగా సమీక్షించిన ఎంపీ, అధికారులు తమ పరిధిలోని పథకాలను ప్రజలకు చేరవేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని విద్యా, వైద్య, రహదారులు భవనాలు, సంక్షేమ శాఖలు, పౌరసరఫరాలు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పీఎం సూర్య ఘర్ అనే పథకానికి సంబంధించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా ప్రజలు దానిని వినియోగించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోగలరని తెలిపారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో జీవాలకు సకాలంలో టీకాలు వేసి రైతులకు సహకరించాలని సూచించారు. హౌసింగ్ శాఖకు సంబంధించి జిల్లాలు మొత్తం 6,203 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో కేవలం 4864 ఇండ్లు మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని, మిగతా 1340 ఇండ్లను వేగంగా గ్రౌండింగ్ చేసి నిర్మాణాలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. ఇండ్లు మంజూరు అయిన తర్వాత కూడా లబ్ధిదారులు నిర్మాణం ప్రారంభించుకోకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక కారణాలవల్ల ఇండ్ల నిర్మాణం చేసుకోలేని వారు ఉంటే వారికి స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు ఇప్పించాలని సూచించారు. ఆర్థికంగా అత్యంత వెనుకబడిన వారై ఉంటేనే వారికే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించామని కాబట్టి వారందరూ ఇల్లు కట్టుకునే విధంగా చొరవ తీసుకోవాలని సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి విద్యార్థులకు స్కాలర్షిప్లు పెండింగ్ లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఏమైనా పెండింగ్ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. అన్ని సంక్షేమ శాఖల వసతి గృహాల్లో ఖాళీ సీట్లు ఉంటేపంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రూ. 13 కోట్లతో మొత్తం 199 సీసీ రోడ్లు మంజూరు కాగా వాటిల్లో ఇంకా 25 సిసి రోడ్లు నిర్మాణం పెండింగ్లో ఉందని వాటిని వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ భవనాలకు సంబంధించి మొత్తం 268 గ్రామపంచాయతీలకు గాను 158 గ్రామపంచాయతీలకు ఇప్పటికే భవనాలు ఉన్నాయని, మిగతా వాటిలో కొన్ని పురోగతిలో ఉన్నాయని, ఇంకా 29 గ్రామపంచాయతీలకు భవనాలు లేవని వాటిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు సకాలంలో డబ్బులు అందేలా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజలకు ఎల్పిజి గ్యాస్ పొందడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పౌర సరఫరాల అధికారికి ఎంపీ సూచించారు. బ్యాంకర్లు ప్రజలకు ఉపాధి కల్పించే ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ఎమ్ ఎస్ ఎం ఈ లకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి బ్యాంకు పరిధిలో ఎన్ఎస్ఎంఈ, ముద్ర, పీఎం విశ్వకర్మ పథకాల పరంగా లబ్ధిదారులకు వేగంగా రుణాలను మంజూరు చేసి ఉపాధికి సహకరించాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి శాంక్షన్ అయ్యి బ్యాంకుల దగ్గర పెండింగ్ ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలని తెలియజేశారు. ఇకపోతే బ్యాంకర్లు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సమాజానికి తమ వంతు సహకారాన్ని సహాయాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సిటీ స్కాన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లను కూడా వారు సామాజిక బాధ్యతగా నిర్మించడం జరిగిందని తెలిపారు. తదుపరి బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు 500 సైకిల్లు అందజేయడం జరుగుతుందని అందుకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఇదేవిధంగా జిల్లాలో ఉన్న అందరూ బ్యాంకర్లు సమాజానికి తమ వంతు కృషిగా సామాజిక బాధ్యత కింద సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ పంచాయతీ భవనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏ ఒక్క గ్రామంలోనూ గ్రామ పంచాయతీ భవనం లేకుండా ఉండొద్దని ఆదిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించి ఏ ప్రదేశంలో భూమి ఏ పంటకు అనుకూలంగా ఉందో పరీక్షించి ఆ దిశగా రైతులు పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా రైతులకు పిఎం కిసాన్ సమాన్ నిధి పథకాన్ని లబ్ధిని చేకూర్చాలని ఆదేశించారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలకు పథకాల లబ్ధిని చేకూర్చాలని సూచించారు. అధికారులు ప్రభుత్వం నుంచి ఏవైనా నిధులు రావాల్సి ఉండి పెండింగ్లో ఉంటే కలెక్టర్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని తద్వారా తాము ఆ నిధులను విడుదల చేపించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్మిక శాఖకు సంబంధించి శ్రమ యోగి మాంధన్ యోజన అనే పథకాన్ని విస్తృతంగా ప్రమోట్ చేయాలని ఆదేశించారు. కార్మికులు కొంత నెలవారి మొత్తాన్ని చెల్లించడం ద్వారా విశ్రాంత దశలో లబ్ధి పొందెందుకు అవకాశం ఉంటుందని, కాబట్టి ఈ పథకం గురించి కార్మికులకు బాగా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ పరిధిలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకానికి సంబంధించి యువతలో అవగాహన కల్పించి, వారు ఉపాధి పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీఎం శ్రీ లో భాగంగా మంజూరు అయిన 21 పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న వాటిని కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు ప్రోటోకాల్ పాటించి ప్రజా ప్రతినిధులకు అందరికీ సమాచారం ఇవ్వాలని హెచ్చరించారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వనపర్తి నియోజకవర్గంలో ఆర్ అండ్ బి శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్న రోడ్ల పనులను వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం కావాల్సిన అటవీశాఖ అనుమతులు వేగంగా జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వనపర్తి పట్టణంలో రోడ్ల విస్తరణ పనులను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీలో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణం, పెబ్బేర్లో నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి నిర్మాణం వేగవంతం చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ ధనలక్ష్మి, ఇత్తర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ నగర్‌లో విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

### సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, యోగ రామ ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ట





ఎల్బీనగర్, ఏప్రిల్ 23 (నగర నిజం): మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ సుముఖ సుబ్రహ్మణ్యేశ్వర సేవా నిధి మందిరంలో శ్రీ సాంబసదాశివ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మరియు శ్రీ యోగ రామ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు మహేష్ రెడ్డి, యాదగిరి నేత, కాలనీ అధ్యక్షుడు పరమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు రమేష్, కోశాధికారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సభ్యులు ప్రసాద్, సైదిరెడ్డి, సంతోష్, రామ్మోహన్, బాల్ రెడ్డి, సుభాషిని, రామ, సౌందర్య, భారతి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పింజారి సుభాన్ ఘనంగా జన్మదిన వేడుకలు

### గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఘన సన్మానం కేక్ కటింగ్



వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 23 వీపనగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామంలో గురువారం నాడు 10వ వార్డు మెంబర్ పింజారి సుభాన్ 30వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు జిల్లా కాంగ్రెస్ నాయకుడు నాగర్ల రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు, అనుచరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పింజారి సుభాన్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి ఇంటికి చేరువగా ఉంటూ ప్రజల విశ్వాసాన్ని పొందిన 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందడం తనకు గర్వకారణమని పేర్కొన్నారు. నాగర్ల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా, రాబోయే జడ్పీటిసి, ఎంపీటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయాన్ని సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బిజ్జ నరేష్ కుమార్, శీలం ఈశ్వర్, దండు ఆంజనేయులు, బత్తుల సుభాష్, బత్తుల రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# హయత్‌నగర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో ఇంగ్లీష్ భాషా దినోత్సవం





హయత్ నగర్, ఏప్రిల్ 23 (నగర నిజం) హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ శాఖ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ భాషా దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థుల చురుకైన భాగస్వామ్యంతో జరిగిన ఈ కార్యక్రమం, ఇంగ్లీష్ భాష యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం మరియు వారి భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వక్తృత్వం, చర్చా పోటీలు నిర్వహించగా, సమకాలీన అంశాలపై పాల్గొన్న విద్యార్థులు తమ మాట్లాడే నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, విమర్శనాత్మక ఆలోచనలను ప్రదర్శించారు. పోటీల్లో పాల్గొన్నవారికి మరియు విజేతలకు పుస్తకాలు, పెన్నులు అందజేసి ప్రోత్సహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంగ్లీష్ శాఖ, కెరీర్ గైడెన్స్ ఢ ప్లేస్‌మెంట్ సెల్, తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టిఎస్ కేసి) సంయుక్తంగా హైదరాబాద్ మలక్‌పేట్‌లోని "వీసా ఐ 20 – ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ"తో అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకున్నాయి. దీని ద్వారా విద్యార్థులకు విదేశీ విద్య, కెరీర్ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధికి మార్గదర్శనం లభించనుంది. ఈ కార్యక్రమం విద్యార్థుల విద్యా మరియు వృత్తిపరమైన అభివృద్ధికి కొత్త దారులు చూపించిందని నిర్వాహకులు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. సురేష్ బాబు ఇంగ్లీష్ శాఖను అభినందిస్తూ, విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ప్రతినిధి శ్రీనివాస్ విదేశీ విద్యావకాశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ డా. ధర్మపురి మధు, ఇంగ్లీష్ శాఖాధిపతి డా. డి. మక్లా, అధ్యాపకులు డా. పి. విజయలక్ష్మి, పి. విద్యాసాగర్, డా. కృష్ణ మోహన్, డా. ప్రవీణ్ తదితరులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యూ దిల్‌సుఖ్‌నగర్ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసిన అసోసియేషన్ సభ్యులు



ఎల్బీనగర్, ఏప్రిల్ 23 (నగర నిజం): చైతన్యపురి డివిజన్ పరిధిలోని న్యూ దిల్‌సుఖ్‌నగర్ కాలనీ నూతన అసోసియేషన్ సభ్యులు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో ఉన్న పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి సంబంధించిన మౌలిక వసతుల లోపాలు, పరిష్కారం కావాల్సిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిశీలించిన సుధీర్ రెడ్డి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాలనీ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొనగా, అసోసియేషన్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కాలనీ అధ్యక్షురాలు సుష్మిత, జనరల్ సెక్రటరీ నాగపద్మిని, ట్రెజరర్ రవీంద్ర బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్, జాయింట్ సెక్రటరీ గోవింద్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మెపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్పందన.. కార్మికులకు సంఘీభావం



ఎల్బీనగర్, ఏప్రిల్ 23 (నగర నిజం): దిల్‌సుఖ్‌నగర్ సిటీ డిపో వద్ద ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే సమ్మె కొనసాగుతోందని అన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి ఉద్యోగుల సంక్షేమాన్ని కాపాడాలని, సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ యువ నాయకుడు సొంటి చంద్రశేఖర్ రెడ్డి, ఆర్టీసీ యూనియన్ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా హక్కుల కోసం బీజేపీ "మహిళా ఆగ్రహ యాత్ర"

### మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా భారీగా మహిళలు









హయత్ నగర్, ఏప్రిల్ 23 (నగర నిజం): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మహిళల గౌరవం, భద్రత మరియు రాజకీయ హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించిన "మహిళా ఆగ్రహ యాత్ర" జీహెచ్ఎంసీ కార్యాలయం నుంచి ఇందిరా పార్క్ వరకు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ యాత్రలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు, ఆవేదనలు మరియు హక్కుల కోసం గళమెత్తారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అసమానతలు, రాజకీయ ప్రాతినిధ్యం లోపంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, మహిళలకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, స్థానిక బీజేపీ మహిళా నాయకులతో కలిసి పాల్గొని మహిళల సాధికారతకు మద్దతు తెలిపారు. మహిళల గౌరవాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాజకీయాల్లో వారికి మరింత అవకాశాలు కల్పించాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఎంపీ ఈటల రాజేందర్ ఈ యాత్రలో పాల్గొని మహిళల హక్కుల పరిరక్షణకు తమ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్ విషయంలో ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నదని విమర్శిస్తూ, మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. మహిళా శక్తి ఏకమైతే సమాజంలో మార్పు సాధ్యమని, ఈ ఉద్యమం మరింత బలంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

# తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్న మహిళా నేతలు

### సత్తూరి పుష్పనీలా గౌడ్, మట్టా జయంతి గౌడ్



ఎల్బీనగర్, ఏప్రిల్ 23 (నగర నిజం): టీజేఎస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్తూరి పుష్పనీలా గౌడ్ మరియు బీసీ జేఏసీ అధ్యక్షురాలు మట్టా జయంతి గౌడ్ కలిసి తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా "పుష్పనీలా మాట్లాడుతూ" ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, శాంతి సౌఖ్యాల కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ అధికారులతో మాట్లాడి దర్శన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ దర్శనం అనంతరం "జయంతి మాట్లాడుతూ," ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని, తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు దేవుని ఆశీస్సులు కోరుకున్నామని తెలిపారు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

### ఎల్.బి.నగర్ సాగర సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ





ఎల్బీనగర్, ఏప్రిల్ 23 (నగర నిజం): శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఎల్.బి.నగర్ పరిధిలోని దుర్గ నగర్ కాలనీలో సాగర సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన జీవిత విశేషాలు, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ సంఘ సభ్యులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ సంఘం అధ్యక్షులు ముత్యాల సత్తయ్య సాగర్, ప్రధాన కార్యదర్శి డా. కోలుగూరి రమేష్ బాబు, కార్యదర్శి ముత్యాల నాగరాజు సాగర్ పాల్గొన్నారు. అలాగే సంఘ సభ్యులు కోలుగూరి భాస్కర్ సాగర్, కోలుగూరి విక్రమ్ సాగర్, ముత్యాల భాస్కర్ సాగర్, బల్గురి అమరేందర్ సాగర్, కోలుగూరి సురేందర్ సాగర్, ముత్యాల కృష్ణ సాగర్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో బాటసింగారం విద్యార్థులకు బంగారు పతకం

### పైల్వాన్ క్లబ్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శనతో విజేతలుగా నిలిచిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు




హయత్ నగర్, ఏప్రిల్ 23 (నగర నిజం): మండలంలోని బాటసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటి బంగారు పతకం సాధించారు. మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కూకట్‌పల్లిలో ఏప్రిల్ 22న నిర్వహించిన పైల్వాన్ క్లబ్ రాష్ట్రస్థాయి ఇంటర్ స్కూల్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్న బాటసింగారం విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. సుమారు 24 జట్లను ఎదుర్కొని తమ ప్రతిభను చాటుతూ ఫైనల్‌కు చేరుకున్నారు. ఫైనల్ మ్యాచ్‌లో 24–10 పాయింట్ల తేడాతో ప్రత్యర్థి జట్టును ఓడించి ఛాంపియన్‌గా నిలిచారు. ఈ విజయంతో పాఠశాలకు, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకువచ్చారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. ప్రతాప్ తెలిపారు. విద్యార్థుల ఈ విజయంపై ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఆందోళన వద్దు.... అండగా మేముంటాం

**ఇంద్రారెడ్డి కాలనీ లో వర్ష బాధితులను పరామర్శించిన నర్కూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నేత నరేందర్**

**పక్కా ఇల్లు నిర్మాణానికి కృషి చేస్తామని సర్పంచ్ శేఖర్ యాదవ్**






రాజేంద్రనగర్, ఏప్రిల్ 23(నగరనిజం ప్రతినిధి) : రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ ఇంద్రారెడ్డి కాలనీలో వర్ష బీభత్సంతో నష్టపోయిన బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని స్థానిక సర్పంచ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ భరోసా ఇచ్చారు. హఠాత్తుగా కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలులతో ఇంటి పైకప్పులు లేచిపోయి రోడ్డున పడ్డ బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని శేఖర్ యాదవ్ హామీ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ గ్రామపంచాయతీ ఇంద్రారెడ్డి కాలనీ వద్ద గురువారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులతో పలు ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. ఇంటి పై కప్పు ధ్వంసం కావడంతో పాటు సీలింగ్ ఫ్యాన్లు సైతం గాలికి ఎగిరిపోయాయి. ఫలితంగా వర్షపు నీరంతా ఇంటిలోకి చేరడంతో ఉన్నదంతా వర్షార్పణం అయ్యింది. దీంతో బాధిత కుటుంబాలు గుండెలు పగిలేలా రోధిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నర్కూడ సర్పంచ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ గురువారం సాయంత్రం ఇంద్రారెడ్డి కాలనీలోని బాధ్యత కుటుంబాలను పరామర్శించారు. కుండపోత వర్షం, ఈదురు గాలులకు నష్టపోయిన బాధితులను పరామర్శించిన సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్..... బాధితులు ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని, బాధితులకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వడానికి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ హామీ ఇచ్చారు. అకాల వర్షాలతో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. హఠాత్తుగా కురిసిన భారీ వర్షాలతో నర్కూడ పరిధిలోని ఇంద్రారెడ్డి కాలనీలో నిరుపేదల ఇళ్ల పైకప్పులు ధ్వంసం కావడం పట్ల శేఖర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుంబాలు శేఖర్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్ ముందు కన్నీటి పర్యంతం అవుతూ తమ గోడు వెళ్ళబోసుకున్నారు. తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కుట్రలకు చెంపపెట్టు : సబితా ఇంద్రారెడ్డి

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం**



జిల్లెల్లగూడ డివిజన్ ఏప్రిల్ 23 (నగర నిజం) : రంగారెడ్డి జిల్లా:పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన స్టేను స్వాగతిస్తూ మహేశ్వరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిఈ సందర్భంగా మాట్లాడుతూ, హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రలకు గట్టి చెంపపెట్టుగా నిలిచిందన్నారు.ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేయడం ద్వారా, రాజకీయ కక్షసాధింపుల కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న తీరును ఈ తీర్పు ఎండగట్టిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే గౌరవ న్యాయస్థానాలు కఠినంగా స్పందిస్తాయని మరోసారి నిరూపితమైందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాజకీయ కుట్రలను పక్కన పెట్టి రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు.రెండున్నరేళ్లుగా కల్పతరువులాంటి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.మేడిగడ్డ బ్యారేజీలో దెబ్బతిన్న రెండు పిల్లర్లను వెంటనే మరమ్మతు చేసి, లక్షలాది మంది రైతులకు సాగునీరు అందించాలని కోరారు. రెండు నెలల్లోనే మరమ్మత్తులు చేయవచ్చని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, గత రెండు సంవత్సరాలుగా ఎందుకు నిర్లక్ష్యం వహించిందని ఆమె ప్రశ్నించారు.గోదావరి జలాలను ఇతర రాష్ట్రాలకు మళ్లిస్తూ, తెలంగాణ వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే ప్రయత్నాలు కొనసాగితే రైతుల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా రైతులకు నీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హయాంలో రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా అందించగా, ప్రస్తుత ప్రభుత్వం గంటల తరబడి పవర్ కట్స్ విధిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.అలాగే, తాగునీరు, సాగునీటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడ ఆర్టీసీ డిపోలో సమ్మె దెబ్బ... రోజుకు రూ.22 లక్షల నష్టం

**సర్వీసులు దాదాపు నిలిచిపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు**

**పోరాటం కొనసాగిస్తామని కార్మికుల స్పష్టం**






ఎల్బీనగర్, ఏప్రిల్ 22 (నగర నిజం): రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె బండ్లగూడ టీజీఎస్ఆర్టీసీ డిపోపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నాగోల్ సర్కిల్ పరిధిలోని ఈ డిపోలో సాధారణంగా రోజుకు సుమారు 148 బస్సు సర్వీసులు నడుస్తుండగా, సమ్మె కారణంగా బుధవారం అవి దాదాపు పూర్తిగా నిలిచిపోయాయి. సమ్మె ప్రభావంతో కేవలం ఆరు బస్సులు మాత్రమే రోడ్లపైకి రావడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. వాటిలో ఐదు ప్రైవేట్ బస్సులు కాగా, ఒకే ఒక్క ఆర్టీసీ బస్సు మాత్రమే నడవడం గమనార్హం. దీంతో డిపోకు రోజుకు సుమారు రూ.21 నుంచి రూ.22 లక్షల వరకు ఆదాయం నష్టం వాటిల్లినట్లు డిపో వర్గాలు వెల్లడించాయి. డిపో మేనేజర్ రమేష్ బాబు మాట్లాడుతూ, సాధారణ రోజుల్లో వచ్చే ఆదాయం పూర్తిగా దెబ్బతిన్నదని, సమ్మె కొనసాగితే మరింత ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, సమ్మెలో పాల్గొన్న కార్మికులు తమ సమస్యలను తీవ్రంగా ప్రస్తావించారు. పని భారం పెరుగుతున్నప్పటికీ తగిన వేతనాలు, సౌకర్యాలు కల్పించడం లేదని, ఉద్యోగ భద్రత లేకపోవడం, డ్యూటీ ఒత్తిడి వంటి సమస్యలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. తమ డిమాండ్లపై ముందుగానే నోటీసు ఇచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. హక్కుల సాధన వరకు సమ్మెను కొనసాగిస్తామని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా మరింత తీవ్ర ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని కార్మికులు హెచ్చరించారు. ఈ సమ్మెలో యూనియన్ నాయకులు పాపయ్య, వెంకటేశం, ఏఎస్ రెడ్డి, ఈఎన్ రావు, సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సమ్మె ప్రభావం ప్రయాణికులపై కూడా తీవ్రంగా పడింది. బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బోడుప్పల్‌కు చెందిన వల్లాల జగన్ మాట్లాడుతూ, ప్రతిరోజూ ఇబ్రహీంపట్నం వెళ్లే తన ప్రయాణం అంతరాయం కలిగిందని, ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగాయని తెలిపారు. మొత్తంగా ఈ సమ్మె ప్రభావం బండ్లగూడ డిపోకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా రవాణా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రిటైర్డ్ జీహెచ్ఎం ప్రతాప్ రెడ్డి అందించిన ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ రాంపురపు లాలప్ప చేతుల మీదుగా అందుకున్న విద్యార్థి శ్రీ కౌసల్య




నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 23:వికారాబాద్ జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుదురు మళ్లలో విద్యా సంవత్సరం చివరి రోజు సందర్భంగా విద్యార్థుల తల్లితండ్రుల సమావేశం జరిపారు. కుదురుమల్లలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి రిటైర్డ్ ఐన జీహెచ్ ఎం ప్రతాప్ రెడ్డి అందించిన ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ రాంపురపు లాలప్ప చేతులు మీదుగా విద్యార్థి శ్రీ కౌసల్య అందుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాం పురపు లాలప్ప మాట్లాడుతూ.. విద్యార్థుల లో స్నేహ పూర్వక పోటితో విద్య లో రాణించాలనే తపన తో రిటైర్డ్ జీహెచ్ఎం ప్రతాప్ రెడ్డి అందించిన సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యలో పురోభివృద్ధి సాధించాలని కోరుతూ ఆర్థిక సహాయం అందించిన ప్రతాప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా స్కిల్ కేంద్రంలో ఉచిత శిక్షణకు ప్రకటన



వనపర్తి జిల్లా, 23 ఏప్రిల్ (నగర నిజం) : జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా స్కిల్ అభివృద్ధి సంస్థ ఉచిత శిక్షణ కార్యక్రమాలకు ప్రకటన విడుదల చేసింది. ఏప్రిల్ 20 నుంచి 26 వరకు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలియజేశారు.ఈ శిక్షణలో భాగంగా పలు విభాగాల్లో కోర్సులు అందుబాటులో ఉంచారు. ఆన్‌లైన్ వాణిజ్య సంస్థల సేవలు, కంప్యూటర్ నిర్వహణ, సమాచార సాంకేతికత, సాఫ్ట్‌వేర్ శిక్షణ, ఎలక్ట్రికల్ పనులు, యంత్రాల నిర్వహణ వంటి విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.పదో తరగతి, ఇంటర్ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎంపికైన వారికి నైపుణ్యాభివృద్ధితో పాటు ఉపాధి కల్పనలో సహాయం అందిస్తామని తెలిపారు.శిక్షణ కార్యక్రమం ఏప్రిల్ 24 నుంచి ప్రారంభమై 11 నెలల పాటు కొనసాగుతుందని వెల్లడించారు. ఆసక్తి గల యువత సమీప స్కిల్ కేంద్రంలో సంప్రదించి నమోదు చేసుకోవాలని కోరారు.